# హరిశ్చంద్ర



సత్యము, దానశీలత గురించి విశదీకరింపబడి వెలువడిన కథలన్నింటిలోనూ రాజా హరిశ్చంద్ర కథ ప్రసిద్ధికెక్కినంతగా మరే కథ ప్రసిద్ధి చెందలేదు.

అతని దురదృష్టమునకు మన హృదయము జాలితో బాధపడి క్రుంగిపోతుంది. ఇప్పుడు మనము అనుసరించలేకపోయినా అంతటి గొప్ప రాజు సత్యము కోసమై అన్ని కష్టములను దృఢ విశ్వాసము, నమ్మకము, భక్తితో ధైర్యముగా ఎదుర్కొన్నందుకు అతనిని అభినందించవలసి యుంటుంది.

కథను సూచించి, రచనను ఆమోదించినది

స్వామి చిన్మయానంద


సంపాదకుడు : డి. కుమార్ లేఖకులు : జగ్గిత్ ఉప్పల్

చిత్రకారులు : పి.జి. బందోద్కర్

అనువాదం : తిప్పరాజు రమేష్ బాబు

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి (ఆం. ప్ర.) వారికై, గీతా కుమార్, ఆర్గస్ సెంట్రల్ ఎంటర్‌ప్రైసెస్, 16, గోల్ఫ్‌లింక్స్, న్యూ ఢిల్లీ-110 003, వారిచే ప్రచురింపబడి, జె. ప్రింట్ ప్యాక్ (ప్రై) లిమిటెడ్, 8/39, కీర్తి నగర్, ఇండస్ట్రియల్ ఏరియా, న్యూ ఢిల్లీ-110 015 నందు ముద్రింపబడినది.

# హరిశ్చంద్ర


ఒకప్పుడు భూమండలమున నున్న గొప్పఋషులందరు దేవతలతో త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను దర్శించిరి. వారిలో ఋషులు విశ్వామిత్రుడు, వశిష్ఠుడు ముఖ్యులు.







వారిలో ఆగ్రహావేశ స్వభావములకు విశ్వామిత్రుడు, శాంత స్వభావము, సమయస్ఫూర్తి ఆలోచనలకు వశిష్ఠుడు పేరుగాంచిరి. అందుచే విశ్వామిత్రుడు ఎల్లప్పుడూ వశిష్ఠుని చూచి అసూయపడెడివాడు.



దేవతల అభిమానమును నీవు ప్రత్యేకముగా ఎట్లు అపహరించెదవు? విద్యయందు, జ్ఞానమునందు నేను నీకు సమానుడను కానా?
మహర్షీ! మీరే గొప్పవారు. సూర్యవంశమునకు చెందిన రాజు హరిశ్చంద్రుని గురించి దేవతలు చర్చించుచున్నారు.
దానితో నీకేమిటి సంబంధము? నువ్వు చేయవలసిందేమిటి?


విశ్వామహర్షీ! హరిశ్చంద్రుని కుటుంబమునకు నేను గురువుగా నుండుట సంభవించినది. ఇటీవల అతడు రాజసూయ యాగమును చేసెను. మానవులందరిలోనూ హరిశ్చంద్రుడు దానశీలుడు, సత్యవంతుడని దేవతలు చెప్పుకొనుచున్నారు.


ఓ! నిజంగానా? అతడు సత్యవంతుడేనా? వరుణదేవుని ఉపాఖ్యానమును నువ్వు మరచిపోయావా?



"హరిశ్చంద్ర, తారామతులకు సంతానము
లేనప్పుడు వరుణ దేవుని ప్రార్థించమని
నువు సలహా యిచ్చితివి కదా!..."



"రాజు తపస్సునకు సంతుష్టుడైన వరుణుడు
అనుగ్రహించి తనకు బలి చేయవలెననే
నిబంధనతో ఒక పుత్రుని పొందుటకు వర
మిచ్చెను. హరిశ్చంద్రుడు అట్లు చేయుటకు
అంగీకరించెను కదా..!"


"త్వరలోనే తారామతికి అందమైన బాలుడు జన్మించి, రోహితుడని పిలువబడెను..."



"రాజు, రాణి తమ పుత్రునితో కూడ చాలా సంతోషకరమైన జీవితము గడిపిరి. వరుణ దేవునకి ఇచ్చిన మాట మహరిశ్చంద్రుడు మరచెను..."



"హరిశ్చంద్రునికి జ్ఞప్తికి తెచ్చుటకై వరుణదేవుడు
వచ్చినపుడు ఏదో ఒక నెపముతో మిషతో ఇతనిని
పంపించివేసెను..."



"రోహితునికి బదులుగా ఒక బాలునికొని, అత
నిని వరుణదేవునికి బలి ఇవ్వమని హరిశ్చం
ద్రునికి నువ్వు సలహా ఇచ్చితివి..."


"ఓ వశిష్ఠా! ఆ సమయమున నేను కల్పించుకొనకపోయి నట్లయితే ఈ మార్పు సంభవించియుండెడిది కదా..."



వీటన్నిటిని విడిచి, మరచి హరిశ్చంద్రుడు దానశీలుడు, సత్యవంతుడు అని నీవు చెప్పుచున్నావా?


ఓ! విశ్వామిత్రా!
నిజముగా అతడు సత్యవం
తుడే! మీరు వర్ణించిన దంతయూ
నిజమే. కానీ, అప్పటి నుంచి
హరిశ్చంద్రుని నీతి అభివృద్ధి
చెందినది. నిస్సందేహముగా
ఈ రోజున అతడే ఈ ప్రపంచ
మున మంచి చక్రవర్తి!



వశిష్ఠుడు
పొడిగిస్తూ —
ఈ విధముగా మాట్లాడుతున్నం
దుకు నన్ను క్షమించవలసిందే. నీవు
మహర్షి కావటానికి ముందు అజ్ఞానివై
ఈ ప్రపంచమున యుద్ధములు, గొడ
వలలో నిమగ్నుడవు కాలేదా? ఓ
ముని విశ్వామిత్రా! కాలానుగుణ
ముగా వ్యక్తి మార్పు
చెందుతాడని
తెలుసుకో!


వశిష్ఠా! నువ్వు మూర్ఖమైనపట్టుదలగలవాడివి. కానీ హరిశ్చంద్రుడు ఇప్పటికీ తను ఇచ్చిన మాటను తప్పుతాడని నేను నిరూపించి చూపించగలను.


విస్మయము చెందిన ఋషులు అడ్డగించుటకు ముందే విశ్వామిత్రుడు ఆవేశపరుడై, గర్వముగా అడుగులు వేస్తూ ఆ సమావేశము నుండి నిష్క్రమించెను.


ఇంతలో హరిశ్చంద్రుడు తన రాజ్యమున వేటకై బయలుదేరెను.



హఠాత్తుగా—
స్త్రీ! ఆమె ఆపదలో ఉన్నట్లున్నదే!



గొప్ప వంశ స్త్రీవైన నువ్వు
ఎవరవు? ఈ అడవిలో నుండు
టకు కారణము ఏమిటి?
నేను నీకు ఏమైనా సహా
యము చేయ
గలనా?
నా పేరు సిద్ధిరూపిణి.
నేను నిష్కపటమైన మాన
వుల కోర్కెలను తీర్చు దేవతను.
విశ్వామిత్రుడు నన్ను పొందుటకు
ఘోర తపస్సు చేయుచున్నాడు. దయ
చేసి అతని బారి నుంచి తప్పించి
నన్ను కాపాడవలసింది!


దేవీ!
నేను మహర్షితో
మాట్లాడి, అతని తప
స్సు మాన్పించెదను.
శాంతముగా నుండుము.

హరిశ్చంద్రుడు గుఱ్ఱముపై విశ్వామిత్రుని ఆశ్రమము చేరుకొనెను.









మహర్షి వద్ద శలవు తీసుకుని హరిశ్చంద్రుడు తిరిగి వెడలెను.



ఆగ్రహావేశుడైన విశ్వామిత్ర మహర్షి, అసురుని* తక్షణము రావలసిందిగా ఆజ్ఞాపించెను.





అసురుడు అడవి పంది రూపము నొంది...





* దయ్యము, పిశాచము.

... ఒక్క పరుగున అక్కడకు చేరి, అద్భుతమైన ఆ రాజ ఉద్యానవనమందలి చెట్లను పెరికి, పాదులను, గుల్మములను, అందమైన పుష్పపాత్రలను త్రొక్కివేసెను.




రక్షకభటులు ఆ అడవి జంతువును పారద్రోలుటలో విఫలులై, ఆ అడవి పంది తరుముతుంటే వారు భయపడి స్త్రీలతో కలిసి పారిపోయిరి.







సేవకులను వెంటబెట్టుకుని రాజు గుఱ్ఱముపై ఉద్యాన
వనమునకు బయలుదేరెను.




అడవిపంది అతనిని చూచి పారిపోవుచుండెను.


ఆ అడవిపంది చాలా వేగముగా పరిగెత్తుచుండుటచే
హరిశ్చంద్రుని బాణము గురి తప్పెను.


ప్రయాసపడి దూరముగా తరిమికొనివచ్చుటచే హరిశ్చంద్రుడు తన సేవకులనుంచి వేరుచేయబడెను.
ఈ అడవిపంది నన్ను ఆయాస పెట్టుచున్నదే! ఇది గాలికంటె వేగముగా పరిగెత్తుచున్నదే!
అడవిపంది హఠాత్తుగా అదృశ్యమై, హరిశ్చంద్రునికి దిగ్భ్రమ కలిగించినది.
నేను ఎచ్చటుకు వచ్చితిని?




హరిశ్చంద్రుడు, అతని గుఱ్ఱము దగ్గరలోనున్న ప్రవాహపు నీటిచే తమ దాహమును తీర్చుకొనెను.









విశ్వామిత్రుడు ఒక పేద ముసలి బ్రాహ్మణుని వలె
మారువేషము నధరించి హరిశ్చంద్రుని సమీపించెను.





నేను అయోధ్యనకు చెందిన హరిశ్చంద్రుడను.
హరిశ్చంద్రా! నిన్ను కలుసుకొనుట నిజముగా నా అదృష్టము. ఒంటరిగా ఈ అడవిలో నువ్వు ఏమి చేయుచున్నావు?
అయ్యా! దారి తప్పివచ్చితిని.
మహారాజా! బాధపడవద్దు. రాజ్యమునకు వెళ్ళుటకు నీకు మార్గమును నేను చూపించెదను.



మీరు చాలా దయా హృదయులు. మీ సేవాఫలితముగా మీరు నన్నేది కోరినా యిచ్చుకొందును. నేను రాజసూయయాగము చేసినపుడు అట్టి ప్రతిజ్ఞ చేసియున్నాను.



రాజా! నీవు నిజముగా ఔదార్యుడవు. నేను ఏమి కోరినా ఇది ఇచ్చెదనని మాట ఇవ్వగలవా?
నేను ఇటులనే చేయుదునని మీకు మాట ఇచ్చియున్నాను. మీ ఇష్టము వచ్చినది కోరుకొనుము.



తనయోగమహిమచే విశ్వామిత్రుడు ఒక పురుషుని, ఒక స్త్రీని సృష్టించెను.



మహారాజా! వీరు నా సంతానము. నాకుమారుని వివాహ నిమిత్తమై నాకు ధనము అవసరము.
ఇదే నా మ కోరిక. ఓ అయోధ్యకు వచ్చి మా కోరికను నెరవేర్చుకొనుము.

ఆ బ్రాహ్మణుడు రాజును అడవి నుంచి బయటకు తీసుకుని వచ్చి మార్గమును చూపించి శలవు తీసుకుని...




ఆ సమయమున విశ్వామిత్రుడు హరిశ్చంద్రుని రాజ భవనమునకు విచ్చేసెను.


అతను రాజ మందిరములో ప్రవేశించుచుండగా అతని కాళ్ల పాదరక్షల ధ్వని రాజమందిరమున ప్రతిధ్వనించింది.





"విశ్వామిత్రుని రాక విన్న వెంటనే హరిశ్చంద్రుడు ఆయనకు స్వాగతమిచ్చుటకై త్వరగా బయటకు వచ్చెను.



తనని అడవిలో కలుసుకొన్న ముసలి బ్రాహ్మణుడే ఇతడని హరిశ్చంద్రుడు గుర్తించెను.








హరిశ్చంద్రుడు ఒక్క క్షణము కూడా సంకోచించ లేదు. అతను మహర్షికి సాష్టాంగ నమస్కారము చేసి, అప్పుడే తన సింహాసనమును, మొత్తం రాజ్యమును, ఆస్తిని పరిత్యజించెను.







* స్వేచ్ఛా పూర్వకముగా ఇచ్చు బహుమానము.


మంచిది. నాకు దక్షిణ సమర్పించుటకు యిరువది రోజులు గడువు ఇస్తున్నాను. ఇప్పటి నుంచి ఈ రాజ్యమునకు ప్రభువైన నేను నిన్ను, నీ భార్యా పుత్రుని ఈ రాజ్యమును విడిచి వెళ్ళవలసినదిగా ఆజ్ఞాపిస్తున్నాను.



హరిశ్చంద్రుడు, తారామతి, లోహితుడు రాజభవనమును విడిచి బయలుదేరిరి.
ఎంత గొప్ప సత్యవంతుడీ రాజు!
తన మాటను నిలబెట్టుకొనుటకై సర్వస్వమును పరిత్యజించెను!


హరిశ్చంద్రుడు కుటుంబ సమేతముగా కాశీపట్నం చేరి, అక్కడ నివశించుచుండెను.





ముప్పది రోజుల తరువాత విశ్వామిత్రుడు కాశీ వచ్చెను.





నీవు అన్నమాటయే కదా హరిశ్చంద్రా! నీవు ఇచ్చిన మాట తప్పి, వెనకడుగు వేయుచున్నావు కదా!



ప్రభూ! నన్ను ఎవరికైనా అమ్మి, ఆ ధనముచే మహర్షి ఋణము తీర్చుకొనుము



హరిశ్చంద్రుడు తన దురదృష్టమును నమ్మలేకపోయెను.
తన ప్రియ రాణిని దాసిగా అమ్మటెట్లు పోవుచున్నది! కానీ తప్పక
ఏదో ఒకటి చేయవలెను. కనుక ఆ రాణిమతిని బజారు తీసికెళ్లెను.



అక్కడ ఒక బ్రాహ్మణుడు ఆమెను రోహితుని
సమేతముగా కొనెను.



ఇది నా దయా హృదయమును బ్రద్దలు కొట్టుచున్నది. తారామతీ, లోహితా! దేవుడు మిమ్మల్ని కాపాడుం గాక!
కొంత కాలము తరువాత విశ్వామిత్రుడు తన ఋణము వసూలు చేసుకొనుటకు వచ్చెను.
నీవు ఇచ్చునది ఇంతేనా? ఇది చాలదు. నీ అంతస్థుకు తగిన రాజు ఇంకా ఎక్కువ ఇవ్వవలసి ఉంటుంది!



సూర్యాస్తమయము లోగా నీవు నాకు మొత్తము చెల్లించవలసి ఉంటుంది. అట్లు కానిచో నా కోపాగ్నికి గురి కాగలవు.



ఇంత దురదృష్టపాలగుటకు నేనేమి చేసితిని? దేవా! నన్ను రక్షించుము.



హరిశ్చంద్రుడు తిరిగి బజారుకు వెళ్లెను.
నేను అమ్ముడుపోదలచుకున్నాను ఎవరైనా ధనమిచ్చి నన్ను కొనగలవారున్నారా?


రాజఠీవి గల అతనిని ఆపట్టణ ప్రజలు చూసిరి. అయోధ్యకు చెందిన రాజైన హరిశ్చంద్రుడే ఇతడని, మరెవ్వరూ కాదని కొద్దిసేపటికే గుర్తించిరి.


అయ్యా! దయచేసి ధనమిచ్చి నన్ను కొనువారెవరైనా ఉన్నారా?


నీచకులమునకు చెందిన ప్రవిరుడు హరిశ్చంద్రుని శ్రద్ధగా గమనించి...
ఊ!.. శక్తి వంతుడు, బలిష్ఠుడైన ఇతడు నేను శ్మశానమునందు చేయు కార్యములకు సహాయపడ గలడు.


... హరిశ్చంద్రుని కొనెను.
నాకు శ్మశాన వాటికలు కలవు. నీవు వాటికి రక్షక భటుడిగా ఉండవలెను.
మీ రేమి చెప్పినా అట్లా చేయుటకు నేను సిద్ధముగా ఉన్నాను.



శ్మశానము న శాస్త్ర కర్మలు, క్రియలు జరుపుకొనుటకు వచ్చిన వారిని అనుమతించుటకు ముందు వారి నుంచి సరియైన రుసుము వసూలు చేయవలెనని గుర్తుంచుకో!
మీ ఇష్ట ప్రకారమే అయ్యా!

తన దక్షిణలోని మిగులు భాగము నువసూలు చేసుకొనుటకై అప్పుడే విశ్వామిత్రుడు వచ్చెను.





హరిశ్చంద్రుని ధనముకు బదులుగా త్రవిరుదు ప్రయాగ దేశము నందలి కొద్ది భూమిని విశ్వామిత్రునికి ఇచ్చెను.






తన దక్షిణ ఋణము తీర్చినందుకు తృప్తి చెందిన విశ్వామిత్రుడు హరిశ్చంద్రుని చండాలుని కడ విడిచి వెళ్లెను.
హరిశ్చంద్రా! నాతో రా! నువ్వు ఎక్కడ పని చేయవలెనో చూపించెదను.


ఇది నా ఆస్తి! దీనిని రాత్రింబవళ్ళు నువ్వు కాపలా కాయవలసి ఉంటుంది.
సరే స్వామీ!


తారామతిని కొన్న బ్రాహ్మణుడు ఆమెచేత తన
యింటి చాకిరీ అంతా చేయించుకొనుచుండెను.



అప్పుడప్పుడూ ఆమె అర్ధరాత్రివరకూ పని చేసేది...


... ఆమె అతని శరీరమునకు మర్దన చేసి, కాళ్లు కూడా వత్తుచుండెడిది.



రోహితుడు చిన్నవాడగుటచే తన తల్లికి ఇంటి పనులలో సహాయుడై ఉండలేక, చుట్టుప్రక్కల నున్న పిల్లలతో ఆటలాడుకుంటూ కాలము గడిపెడివాడు.



ఒకరోజున—
హా!



పాము!
పాము లోహితుని కాటు వేసినది!



ఒక బాలుడు తారామతి వద్దకు పరిగెత్తుకుంటూ వెళ్లెను.
త్వరగా రావలసింది! పాము లోహితుని కాటు వేసినది!
దేవా!



ఎక్కడికి వెళదామనుకుంటున్నావు? నీ పనంతా ఎవరు పూర్తి చేస్తారనుకున్నావు?


రోహితునికి పాము కరచింది. దయచేసి అతని వద్దకు నన్నువెళ్లనివ్వండి.
బుద్ధిహీనురాలా! నువ్వెందుకు బాధపడుచున్నావు? అతడు చనిపోయినచో అతనిని డబ్బుపోసి కొన్నందుకు నేను బాధపడవలసి ఉంటుంది.


రోహితుడు
చనిపోయాడు!
ఓ! కాదు!
దయచేసి
నన్ను
వెళ్ళనివ్వండి!


ఆ బ్రాహ్మణుడు ఆమెను ఇంటిలోకి నెట్టి......
లోపలకి రా!
నేపని నిష్పూర్తి చేయక
ముందు నువ్వు వెళ్ళినచో
నేను నిన్ను కొరడాతో
కొట్టెదను.


తారామతి దుఃఖమును, బాధను దిగమ్రింగి తన
యింటి పనులకు హాజరయినది.


అర్ధరాత్రి సమయమున—
ఇప్పుడు నువ్వు
వెళ్ళి, నీ కుమారుని
దహన సంస్కారములు
జరుపుకొనవచ్చును.
కానీ తెల్లవారేలోపల
తిరిగి రావలెనని
గుర్తుంచుకో!


కన్నీరు చెంపల క్రిందుగా కారుచుండగా తారామతి పరిగెత్తుకుంటూ....




...రోహితుడు చనిపోయి పడి ఉన్న ఆ స్థలమును చేరుకుని...



తారామతి అమిత దుఃఖము, విచారముతో తన కుమారుని శ్మశానవాటికకు తీసుకుని వెళ్లినది.









శ్రమ, దౌర్భాగ్యములు హారిశ్చంద్ర, తారామతుల రూప వేషములను మార్చివేయుటచే ఆ అర్ధరాత్రి వేళ వారు ఒకరి నొకరు గుర్తించుకొనలేక పోయిరి.




దుఃఖితాంవాలా త్రభూం! నేనెక్కడి నుంచి తీసుకురాగలను? నేను అన్నిటినీ పోగొట్టుకున్న ఒక దౌర్భాగ్య స్త్రీని..


ఆమె మాటలు విన్పిస్తున్నది! ఆమె కాదు కదా...


మీరేనా ప్రభూ! విధి మిమ్ములను ఎంత దురదృష్టాలు చేసినది?



తారామతీ! ఏమి జరిగినది? రోహితునికి ఏ ఆపద సంభవించినది?


ప్రభూ! రోహితుడు ఇంక లేడు. అతనిని పాము కాటు వేసినది.



హరిశ్చంద్రుడు చనిపోయిన తన కుమారుని ముఖముమీద కప్పియున్న బట్టను తీసివేసెను.
ప్రభూ! మన మెంత ఇతని అంత్య క్రియలు జరుపుదాం.
కానీ ముందుగా నీవు బత్తెమును చెల్లించుకోవలసి యుంటుంది.



ఆ మాటలకు తారామతి ఆశ్చర్యపడినది.
ప్రభూ! అతడు మన కుమారుడు. మనకున్న ఒక్కగానొక్క పుత్రుడు. నావద్ద ధనమేమీ లేదని మీకు తెలుసు కదా!
హరిశ్చంద్రుడు శాంతముగా మాట్లాడుతూ—
ప్రియా! నాకు తెలుసు. కానీ నేను నిస్సహాయుడను. నేను నా అధికారికి, విధికి విజ్ఞో యతో గాలియుండ వలెను.


ప్రభూ! మీరట్లుమాటాడవద్దు! ఓ దేవా! నాకు సహాయము చేయుము.
ఆమె అతనిని ప్రార్థిస్తూ —
మీరు ఏమైనా చేసి నన్ను ఈ దౌర్భాగ్యస్థితినుంచి కాపాడవలసింది.
మనము మన కుమారునికి దహన సంస్కారమునకు చితి పేర్చి దానిలో మన జీవితములను కూడా త్యాగము చేయుటయే మార్గముగా నాకు తోచుచున్నది.


ప్రభూ!
మీకు అన్నీ తెలుసు.
మీరు చెప్పిన విధము
గానే నడుచు
కొందాము.


తారామతి తనకుమారుని శవమువద్ద
విలపించుచుండగా హరిశ్చంద్రుడు
చితిపేర్చి ఏర్పాట్లు చేయుచుండెను.


హరిశ్చంద్రుడు చితికి నిప్పంటించగనే...


... బ్రహ్మ మరియు ఇతర దేవతలు
వారి ముందు ప్రత్యక్షమయిరి.


ఇంద్రుడు స్వర్గమునుంచి చిరంజీవులుగా నుండుటకు అమృతమును వారిపై కురిపించెను.






చితి దానంతట అదే ఆరిపోగా, లోహితునికి తిరిగి ప్రాణము వచ్చినది.
అమ్మా!
రోహితా!


ప్రకృతిక ఇంద్రజాల మహిమచే హరిశ్చంద్రుడు, తారామతి, లోహితుడు రాజరికపు వస్త్రములచే అలంకరింపబడిరి.



బ్రహ్మదేవునికి
నమస్కారములు.
నాయజమానిసంగ
తేమిటి?
హరిశ్చంద్రా!
భయపడవద్దు.
అతడు మరెవ్వరో
కాదు. సాక్షాత్తు
ధర్మరాజు.



హరిశ్చంద్రా!
నీకు ఘన విజయము!
నీవు నిజమును నిలబెట్టు
టలో మా అందరి ఆశలను,
ఊహలను అధిగమించి
నావు.


అదే సమయమున వారికి కొయ్యపాదరక్షల ధ్వని వినిపించినది.








హరిశ్చంద్రా!
నువ్వు నిజముగా మానవు
లందరిలోనూ సత్యవంతుడవు,
దానశీలురుడవు. కటిక దౌర్భాగ్య
స్థితిలో కూడా నీవు ఇచ్చిన మాటను
నిలబెట్టుకున్నావు. నీ రాజ్యమును నీకు
తిరిగి ఇచ్చుచున్నాను. ఆయురారోగ్య
ఐశ్వర్యములతో చిరంజీవివై వర్ధిల్లు
గాక!


విశ్వామిత్రునికి జయము!
హరిశ్చంద్రునికి జయము!


హరిశ్చంద్రుడు, తారామతి, రోహితుడు అమితానందముతో, సుఖసంతోషములతో అయోధ్యకు తిరిగివచ్చిరి.


సత్యము నందు భక్తి, విశ్వాసము, నమ్మకము కలిగియుండుట చే హరిశ్చంద్రుడు ఈ దేశపు గొప్ప చక్రవర్తిగా ప్రసిద్ధికెక్కెను.
హరిశ్చంద్ర మహారాజునకు విజయము! ఘనవిజయము!
హరిశ్చంద్రుడు వర్ధిల్లు గాక!

1. 'ప్రార్థన'ను ఉదయమున ప్రథమ కార్యక్రమముగాను, సాయంసమయమున అంత్య కార్యక్రమముగాను పాటించుము.

2. ప్రతివారితోను మంచిగా యుండుము. ఇతరులను నొప్పించు పదములను మాట్లాడవద్దు; ఇతరులకు కీడుచేయ ప్రయత్నించవద్దు.

3. మీ కోపమును చంపుకొనుము— అదే మీ భయంకర శత్రువు. సహనమును కలిగియుండి, ఎల్లప్పుడు చిరునవ్వుతో యుండుము.

4. ఎల్లప్పుడు సత్యమునే పలుకుము. ''సత్యమే దేవుడు''.

5. మీ విధిని నమ్రతతో హృదయపూర్వకముగా నిర్వర్తించుము. "విధియే దేవుడు".

6. దానబుద్ధి కలిగియుండుము. అభాగ్యులకు సహాయముచేయుము. బీదవారి యందు దయ మరియు కృప కలిగియుండుము.

7. ఇతరులతో శత్రుత్వము సృష్టించుకోవలదు.


8. జీవనమున నమ్రత కలిగియుండుము; గర్వము కలిగి యుండరాదు. ఇతరులను కించపరచ ప్రయత్నించవద్దు.

9. మితముగా మాట్లాడుము; మితముగా భుజించుము; ప్రతి విషయములోను మితముగా యుండుట మంచిది.

0. పరిశుభ్రముగా నుండుము. దైవత్వము తరుపరిది పరిశుభ్రతయే.

1. జీవనమున రెండు విషయములను మరచిపోండి;
   (1) మీరు ఇతరులకు చేసిన దానము.
   (2) ఇతరులు మీకు చేసిన హాని.

తిరుమల తిరుపతి దేవస్థానముల



యువవికాస్